విజయసాయి రెడ్డిని కలిసిన బెహరా

విశాలాంధ్ర -గోపాలపట్నం: అనుబంధ సంస్థల రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. గ్రేటర్ విశాఖ 92వ వార్డు పెట్రోల్ బంకు దగ్గర శ్రీ వీరాంజనేయ సిద్ధి వినాయక కాత్యాయని సమేత త్రికంటి భీమేశ్వర స్వామి దేవాలయంలో 92వ వార్డు కార్పొరేటర్ బెహరా వెంకట స్వర్ణలత శివ దేవి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ మార్కండేయ రాజశేఖర్, ధర్మకర్త సభాపతి కమలాదేవి, ఆలయ ప్రధాన అర్చకులు మిరియాల సుబ్రమణ్య శర్మ పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - హుకుంపేట: బంగాళ ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఏజెన్సీలో పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని, గిరిజన రైతులు వరి పంటకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఎంపీపీ కూడా రాజుబాబు అన్నారు. సోమవారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యలయంలో విలేకరులతో మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఏజెన్సీలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వ్యవ సాయ రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

ఎంఈఓకి జిప్సా అభినందనలు

విశాలాంధ్ర - గాజువాక సిటీ: ఇటీవల గాజువాక మండల నూతన ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన బి.పైడిపు నాయుడుని జిప్సా అధ్యక్షుడు పి.భాస్కర రావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఆయనకు వివరించారు.

కె.వెంకటాపురంలో పాఠశాల స్థాయి ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - కోటవురట్ల: మండలంలోని కె.వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి ఎగ్జిబిషన్ మంగళవారం నిర్వహించారు. సైన్స్‌కు సంబంధించిన అన్ని అంశాలపైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు రన్నింగ్ వాటర్ నిర్వహణ ట్రాఫిక్ సిగ్నల్ తదితరాలను ప్రదర్శనలో వుంచారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో జరిగే ఎగ్జిబిషన్ పోటీల్లో పాఠశాల తరఫున విద్యార్థులు పాల్గొనడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి. నాగేశ్వరరావు తెలిపారు.

గిరిజనులకు చలిదుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - అరకులోయ రూరల్/అనంతగిరి: అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం గాలికొండ కాఫీ ప్లాంటేషన్ ప్రాంతంలో కాఫీ నిర్వాసితులకు మెర్సీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివాసీ పరిరక్షణ సమితి ద్వారా చలి దుస్తులు పంపిణీ చేశారు. ఫౌండర్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివాసీ పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్ చేతుల మీదుగా సుమారు 50 మందికి పంపిణీ చేశారు. చలితీవ్రతను దృష్టిలో పెట్టుకుని వీటిని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అనంతగిరి మండల జడ్పీటీసీ దీసరి గంగరాజు, సర్పంచ్ సింహాద్రి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

24 వరకు సర్వీసు ప్రొవైడర్ దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర -పాడేరు: పెట్రోల్ బంకుల్లో సర్వీసు ప్రొవైడర్ దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 24వరకు పొడిగించడం జరిగిందని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆర్.గోపాల కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 24వ తేదీ సాయంత్రం 5గంటలవరకు దరఖాస్తులు స్వీకరిస్తారనీ తెలిపారు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - మధురవాడ: జీవీఎంసీ జోన్ 2 పరిధి ఏడవ వార్డు ఆర్టీసీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి, సీసీ రోడ్ల నిర్మాణానికి, పిల్లకోమటి వానిపాలెంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులకు భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావు శంకుస్థాపన చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పలు సమస్యలు తెలుసుకుని పరిష్కరించినట్లు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోతిన శ్రీనివాసరావు, పోతిన హనుమంతరావు, బొట్ట అప్పలరాజు, పిళ్ళా కృష్ణ మూర్తి పాత్రుడు, అల్లాడ లింగేశ్వరరావు, కుడితి రామారావు, చేకూరి రజిని, యల్లాజీ, బంగారు ప్రకాష్, పెంద్రి అప్పన్న, తమ్మినేని వరలక్ష్మి పాల్గొన్నారు.

ఏయూలో మొక్కలు పెంచాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - విశాఖ : ప్రధాని నరేంద్ర మోడీ విశాఖలో ఈ నెల 12వ తేదీన నిర్వహించిన బహిరంగ సభ కోసం ఆంధ్రా విశ్వ విద్యాలయంలో తొలగించిన భారీ వృక్షాల స్థానంలో పెద్ద ఎత్తున మొక్కల పెంపకం చేపట్టాలని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్‌కి ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షుడు యు.నాగరాజు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. భారీ వృక్షాల తొలగింపు వల్ల పర్యావరణానికి నష్టం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు నాయుడు, అభి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ముదుర్తి సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంవీఆర్

ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

విశాలాంధ్ర - అనకాపల్లి: అనకాపల్లి జిల్లా అనకాపల్లి శివారులో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాశి తర్వాత రెండో కాశీగా పేరుగాంచిన చోడవరం నియోజకవర్గం చోడవరం మండలం ముదుర్తి గ్రామంలో వెలసిన 500 సంవత్సరాల చరిత్ర గల సంగమేశ్వర దేవాలయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు, ఆయన తనయుడు ముత్యాల సతీష్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి తరలివచ్చారు. అందులో భాగంగా ముద్దుర్తి సర్పంచ్ కడిమి లక్ష్మి వెంకట్ ఆధ్వర్యంలో ఎంవీఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావుని ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు ఆ గ్రామంలో బైక్ ర్యాలీతో బాణాసంచాతో స్వాగతం పలికి ముందుగా సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అనంతరం సర్పంచ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తుల సమక్షంలో ముత్యాల వెంకటేశ్వరరావును, వారి తనయుడు ముత్యాల సతీష్‌కు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఆర్ యువసేన సభ్యులు, మహిళలు, ఎంవీఆర్ అభిమానులు భక్తులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు: ఆడారి

విశాలాంధ్ర - మల్కాపురం: కులం చూడం, మతం చూడం, పార్టీలు చూడం అర్హత మాత్రమే ప్రామాణికమని, అదే రాజన్న రాజ్యమని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పారిశ్రామిక ప్రాంతం పరిధి 62వ వార్డు నందు వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో జాలారి వీధిలో నిర్వహించిన గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 400 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్, 40వ వార్డ్ కార్పొరేటర్ నాగేశ్వరరావు, 61వ వార్డు ఇన్‌చార్జ్ దాడి సత్యనారాయణ, 63వ వార్డు ఇంచార్జ్ పిలక రామ్మోహన్ రెడ్డి, పీలా మాధవి, అనంత కుమార్, బిశెట్టి గణేష్, సోమాధుల సురేష్, డాక్టర్ చింతా ప్రభాకర్, సురాడ అనుదీప్, ఆడారి నాగరాజు, మళ్ళ వాసు, పెద్దాడ ప్రసాద్‌రావు, వెంకటరత్నం, ఉమ్మడి చంటి, సింగారపు సత్యనారాయణ, రఘునాథరెడ్డి, రావాడ అప్పారావు, పరశురాం, భారతి అనంతలక్ష్మి, నియోజకవర్గపు సోషల్ మీడియా స్పందన బాబురావు, సంపత్ పాల్గొన్నారు.

నిర్వాసితులకు ప్రగడ రూ.50 వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర -రాంబిల్లి: గత 23 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలంటూ నేవి నిర్వాసితులు చేస్తున్న శాంతియుత ఆందోళనలకు యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తన వ్యక్తిగత సమస్యల దృష్ట్యా ఆందోళనా శిబిరానికి నేరుగా చేరుకోలేకపోవడం వలన మంగళవారం ఒక లేఖ ద్వారా తన సంపూర్ణ మద్దతుని తెలిపి నిర్వాసితుల భోజన ఖర్చులకు రూ.50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నిర్వాసితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అనారోగ్య సమస్యల వలన నిర్వాసితుల ఆందోళనలలో నేరుగా పాల్గొనలేకపోతున్నానని కోలుకున్న తర్వాత ఆందోళనలలో నేరుగా పాల్గొంటానని తెలియజేశారు. ఈ నగదు మొత్తాన్ని మండల పార్టీ అధ్యక్షుడు వి.దిన్ బాబు చేతులమీదగా నిర్వాసిత పెద్దలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాసిత ఐక్యవేదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు సన్నాహాలు

విశాలాంధ్ర - రావికమతం: రహదారుల విస్తరణ పనుల్లో భాగంగా కొత్తకోట (పాత ఠాణా) నుండి స్టేట్ బ్యాంక్ వరకు ఉన్న బిఎన్ రోడ్డు మధ్యభాగం నుండి ఒక్కో పక్క 50 అడుగులు రోడ్డు వేసేందుకు వైసీపీ నాయకులు గుమ్మడి సత్య దేవ, కోన లోవరాజు, పందల దేవ, శీలం శంకర్రావు, గుమ్మడి దొరబాబు తదితరుల సమక్షంలో అధికారులు కొలతలు తీశారు. దీంతో భవనాలు కూల్చి వేస్తారన్న భయంతో రోడ్డుని ఆనుకొని ఉన్న భవనాల యజమానులు వైసీపీ నాయకుల వద్దకు పరుగులు తీశారు. మీరే మాకు దిక్కంటూ నాయకులను వేడుకుని వారి చుట్టూ తిరగడంతో వైసిపి నాయకులు ఇందులో తమకు జోక్యం లేదని తప్పుకున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా నిర్మాణ పనులు ఆపేది లేదని అధికారులు చెబుతున్నారు. చట్టపరంగా పోలీసులను ఉపయోగించైనా సరే రోడ్డు నిర్మాణం విస్తరణ పనులు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. మెయిన్ రోడ్‌లో మాత్రం ఈ వంద అడుగులు రోడ్డు విస్తరణ వలన చాలా దుకాణాలు, ఇళ్లను తొలగించే అవకాశం వుంది.

పెట్రోల్ బంకు ఏర్పాటు అభినందనీయం

మంత్రి పిడక రాజన్నదొర

విశాలాంధ్ర - అరకులోయ: అందించాలన్న ఉద్దేశంతో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రవేట్ లిమిటెడ్, పాడేరు ఐటిడిఏ భాగస్వామ్యంతో పెట్రోలు బంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర ఉప మంత్రి పిడక రాజన్న దొర అన్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయలోని పానీరంగిని సమీపంలో మంగళవారం నూతన హెచ్.పి.సిఎల్ పెట్రోల్ బంకును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అరకులోయ మండలంలో నాణ్యమైన పెట్రోలు, డీజిల్ వాహన వినియోగదారులకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐటీడీఏ 5 లక్షలు, హెచ్‌పీసీఎల్ 80 లక్షల నిధులతో బంకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అరకులోయలోనే కాకుండా రెండు నియోజకవర్గాల్లో 6 పెట్రోల్ బంక్‌లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన బంకులలో సుమారు 50 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పన సౌకర్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ నియోజకవర్గ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ, అల్లూరి జిల్లా సబ్ కలెక్టర్ అభిషేక్, జీసీసీ చైర్మన్ స్వాతిరాణి, జెడ్పీటీసీ శెట్టి రోషిని, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - జికెవీధి: అన్నదాతకు మేలు జరగాలన్నది ప్రభుత్వం ఆలోచనని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకేవీధి మండలం పెదవలసలో చెరువు పూడికతీత పనులను ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, ఎన్ఆర్‌జిఎస్ ఏపీఓ నల్లంగి రామప్రసాద్ ఆధ్వర్యంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. రూ.22 లక్షల అమృత్ సరోవర్, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో ఈ చెరువు పూడికతీత పనులను ఆమె ప్రారంభించారు. రైతులకు పంటలు వేసే సమయంలో అప్పుల కోసం ఇబ్బందిగా పడకుండా ప్రభుత్వమే పంట పెట్టుబడిగా ఏటా రూ.13500 వైయస్సార్ రైతు భరోసా కింద అందజేయడం సంతోషదాయకమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమారి, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేవుడు, వైసీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్‌లు పాంగి కృష్ణారావు, వీరేంద్ర ప్రసాద్, బొబ్బిలి లక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు గిరి ప్రసాద్, రామారావు, కంచిపాటి శ్రీరాములు, పీఏసీఎస్ చైర్మన్ ప్రసాద్, అంజి, వీసీసీ చైర్మన్ వనపరి ప్రసాద్, అంజి, స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎస్‌కె.మీరా, వైసీపీ కోఆప్షన్ సభ్యులు దావీద్ పాల్గొన్నారు.

మెయిన్ రోడ్డు విస్తరణకు ప్రతిఒక్కరు సహకరించాలి

- ఎంపీ సత్యవతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట మెయిన్ రోడ్డు విస్తరణకు రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులతో పాటు, ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపీ బీవీ సత్యవతి కోరారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తో కలిసి ఆమె విస్తరణ నిలిచిపోయిన పాయకరావుపేట మెయిన్ రోడ్‌ను పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమై ఉండి అన్ని విధాల అభివృద్ధి చెందుతున్న పాయకరావుపేటలో మెయిన్ రోడ్డు విస్తరణకు నోచుకోలేదన్నారు. మెయిన్ రోడ్డు విస్తరణకు ఉడా రూ. 5.5 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. అయితే రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు తమ వ్యాపారాలకు నష్టం కలుగుతుందంటూ కోర్టును ఆశ్రయించారని తెలిపారు.

కోర్టు రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయ స్థలం చూపించిన తర్వాతనే రోడ్డు నిర్మించుకోవాలని కోర్టు ఆదేశం చినట్టు తెలిపారు. ప్రత్యామ్నాయ స్థలం కోసం ఎమ్మెల్యే తో పాటు అధికారులు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, నాయకులు లంక సూర్యనారా యణ, ధనిశెట్టి బాబూరావు, దగ్గుపల్లి సాయి బాబా, గూటూరు శ్రీనివాసరావు, గారా ప్రసాద్, జగతా శ్రీను, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ అమలు తీరుపై
జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర ఫైర్

విశాలాంధ్ర - అరకులోయ/ దుంబ్రిగూడ: మండలంలో మంగళవారం ప్రారంభించిన గిరిజన ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాల, అరుకులో నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంకు ప్రారంభోత్సవానికి అధికారుల నుంచి తనకు ఆహ్వానం ఎందుకు ఇవ్వలేదని, నేనొక జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అని జిల్లా ప్రథమ పౌరురాలిని అని ప్రభుత్వపరంగా నిర్వహించే కార్యక్రమాల్లో నాకు ప్రోటోకాల్‌ని బట్టి తప్పనిసరిగా ఆహ్వానించాలి కానీ ఇప్పటివరకు అధికారులు నాకు ఎందుకు ఆహ్వానించడం లేదంటూ సంబంధిత అధికారులపై సభ వేదికపైనే డిప్యూటీ సీఎం సమక్షంలోనే ఫైరయ్యారు. తనను ఆహ్వానించకుండా అవమాన పరుస్తారా అంటూ వేదిక వద్ద ఆమె తీవ్ర ఆవేదనను వ్యక్తం చేసింది. ఈ ప్రారంభోత్సవ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు తనకు తెలిపారని అన్నారు. ఇక్కడే కాకుండా తన సొంత మండలం ముంచంగి పుట్టులో కూడా బంకు ప్రారంభోత్సవానికి ఆహ్వానించచ లేదన్నారు. దీనిపై ఐటీడీఏ పీవోను అడిగితే దానికి మీకు ఎటువంటి సంబంధం లేదని బదులిచ్చారని అన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం రాజన్నదొర కూడా స్పందించకపోవడం గమనార్హం.

ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర - యలమంచిలి: ప్రజా సంక్షేమ పథకాల అమలులో కొత్త ఒరవడిని సృష్టిస్తూ రాష్ట్ర ప్రజల జీవితాలలో అనేక మార్పులు తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) అన్నారు. మంగళవారం పెదపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి పథకాలపై ఆరా తీశారు. జగనన్న కాలనీలో లబ్ధిదారుడికి కేటాయించిన స్థలంలో ఇల్లు కట్టకపోవడాన్ని గమనించిన ఎమ్మెల్యే ఈ విషయమై లబ్ధిదారుడని ప్రశ్నించగా తాను కట్టుకోలేనని బదులివ్వడంతో వెంటనే అతనికి స్థలాన్ని రద్దు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ చైర్మన్ పి.రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, వైస్ చైర్మన్‌లు నాగేశ్వరరావు, గుప్తా, ఎంపిపి గోవింద్, పట్టణ వైసీపీ అధ్యక్షులు ఎర్రయ్యదొర, కౌన్సిలర్లు చిన్నమ్మలు, సత్తిబాబు, వెంకట్, అచ్యుతరావు, మున్సిపల్ ఆర్వో నీలిమ, టిపిఓ శ్రీలక్ష్మి, వైసీపీ నాయకులు కుమార్, శివ, డాక్టర్ త్రినాధ్, కొండబాబు, రమణ పాల్గొన్నారు.

వైద్యాధికారిణి అలేఖ్యకు అభినందనలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకువెళుతున్నందుకు వైద్యాధికారిణి అలేఖ్యకు జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టి అభినందించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరుస్తున్న వైద్యాధికారిణి అలేఖ్యకు చోడపల్లి సచివాలయంలో జరిగిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమానికి గాను కలెక్టర్ అభినందనలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఎమ్‌హెచ్‌ఓ హేమంత్, ఫ్యామిలీ ఫిజీషియన్ జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ జ్యోతి, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - యస్.రాయవరం: గ్రామ అభివృద్ధే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని పాయక రావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మంగళవారం మండలంలో పెట్టు గోళ్లపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు తమ సమస్యలు తెలపడంతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్రమూర్తి, ఏఈలు దుర్గశంకర్, శ్రీనివాస్, వైసీపీ నాయకులు పొలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకి నాయుడు, అల్లాడ నాగరాజు, మాతా గురునాథరావు పాల్గొన్నారు.

క్రీడాకారిణి ప్రియాంకకు ఎమ్మెల్యే ప్రోత్సాహం

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఉత్తరప్రదేశ్ అయోధ్య స్పోర్ట్స్ స్టేడియంలో ఈ నెల 25 నుంచి 28వ తేదీలో జరగనున్న నేషనల్ రెజ్లింగ్ గ్రాప్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు వేపాడ ప్రియాంక (70కేజీల విభాగం)లో వెళ్లనుంది. ప్రియాంక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతూ ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ నింజాస్ అకాడెమీలో శిక్షణ పొందుతుంది. ఈమెకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రియాంకకు నేషనల్ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక ప్రోత్సాహం అందించినట్లు కోచ్ శేఖర్ తెలిపారు.

26న మహిళా మార్ట్ ప్రారంభం

విశాలాంధ్ర - వి.మాడుగుల: స్వయం సహాయక సంఘాలు మరింత ఆర్థికంగా బలోపేతం కావడానికి మండల కేంద్రంలో పంచాయతీ సామాజిక భవనంలో ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్ట్‌ను ఈ నెల 26న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖామాత్యులు బూడి ముత్యాల నాయుడు చేతుల మీదుగా ప్రారంభించేందుకు వైయస్సార్ క్రాంతి పదం వెలుగు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో 1,865 మహిళా సంఘాలు ఉండగా ఈ సంఘాల్లో 20వేల 615 మంది మహిళలు ఉన్నారు. ఈ మార్ట్ ద్వారా అమ్మే అమ్మకాలలో మహిళా సంఘాలు బలపడటానికి లాభాలను ఖర్చు చేయనున్నారు. అలాగే అదే రోజు 40 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న సచివాలయం-2ను కూడా డిప్యూటీ సీఎం ప్రారంభించనున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల పరిధిలో గల కరిముక్కిపుట్ పంచాయతీ కేంద్రంలో 2 లక్షల 40 వేల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఉప సర్పంచ్ యశోదమ్మ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ సిసి రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరుకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు జేవీవీఎన్ మూర్తి, ఎం,రాంప్రసాద్, గ్రామ సచివాలయ కార్యదర్శి వరలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కె.సాయి కుమార్, వైసీపీ నేతలు ప్రసాద్, కె.రఘునాథ్ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ఆటల పోటీలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలో ఐద్వా ఆధ్వర్యంలో శ్రమజీవుల కాలనీలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఐద్వా నాయకులు కె.నాగరాణి ఆధ్వర్యంలో పిల్లలకు లెమన్ స్పూన్, కుర్చీ ఆట, కప్పగింతలు, రుమాలాట పోటీలు నిర్వహించారు. గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కె.లావణ్య, కె.రాజి, పూజిత, దేవి, మీనా, చాణక్య తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల స్థలానికి సరిహద్దులు నిర్ణయించాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని సంబంధించి సరిహద్దులు నిర్ణయించాలని స్థానిక ఉప సర్పంచ్ లాలం రాము డిప్యూటీ తహశీల్దార్ శంకరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ మాకవరపాలెం జూనియర్ కళాశాల సర్వే నెంబరు 174-1లో ఎ2.96 సెంట్లు భూమిని కళాశాలకు కేటాయించడం జరిగిందని, ఇటీవల కళా శాల చుట్టూ రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూర యినట్లు తెలిపారు. దీనిలో కళాశాలకు ఉత్తర దిక్కున ప్రహారీ నిర్మాణానికి సరిహద్దు నిర్ణయించాలని, దీనిపై రెవెన్యూ అధికారులకు గతంతో సరిహద్దులు వేయాలని ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బోళె బైరాగి పాల్గొన్నారు.

ఏపీఈపీడీసీఎల్ సిబ్బందికి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా ఎన్పీటీఐ బెంగళూరు వారి ఆధ్వర్యంలో మూడ్రోజుల ఆన్ సైట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏఎమ్ఐ సిస్టం, ప్రాజెక్ట్ మేనేజ్ మెంట్ కింద విశాఖలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఈ నెల 22వ తేదీ నుంచి 24వరకు నిర్వహించనున్నారు. తొలిరోజు కార్యక్రమాన్ని ఈపీడీసీఎల్ సిఎండి కె.సంతోషరావు మంగళవారం ప్రారంభిస్తూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉద్యోగులు ఉపయోగించుకొని వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమానికి ఏపీఈపీడీసీఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ ఏ.వి.వి.సూర్యప్రతాప్, చీఫ్ జనరల్ మేనేజర్ జె.శ్రీనివాసరావు, ఎన్ పిటీఐ (బెంగళూర్) డైరెక్టర్ ఎం.రవిచంద్రబాబు, డిప్యూటీ డైరెక్టర్ అల్లం శ్రీనివాసులు హాజరయ్యారు.

pnb Housing Finance Limited

రిజిస్టర్డ్ ఆఫీస్ : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001
ఫోన్స్ : 011-23357171, 23357172, 23705414

పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్డు, అలెన్ సొల్లి షోరూమ్ పైన, విశాఖపట్నం-530003

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి/లు కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నిబంధన 8(1) అనుగుణంగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు, ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు)కు ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు/లు జారీచేయడమైనది. రుణగ్రహీత(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన-8 తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి, దిగువ వివరించిన ఆస్తిని కింద పేర్కొన్న తేదీలో దిగువ సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని ఇందుమూలంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు నెరపరాదనియు మరియు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం మరియు దానిపై రుణఒప్పంద రేటు ప్రకారం వడ్డీకి గాను పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జికి లోబడి ఉండునని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోర డమైనది.

వ. సం.	బ్రాంచ్	లోన్ ఎక్కౌంట్ సంఖ్య(లు)	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత / హామీదారు(లు)/చట్టబద్ధ వారసుల పేరు	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి మొత్తం బాకీ	స్వాధీనత తేదీ, స్వభావం	తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు
1	విశాఖ పట్నం	HOU/VSKP/ 0119/636238	తెలగాని శ్రీనివాస్, టి ఎస్ వి ఎస్ మహాలక్ష్మి & శ్రీ లక్ష్మి ఇంటర్నెట్ కేఫ్	14/06/22	రూ. 457052.31/- (నాలుగు లక్షల యాభై ఏడు వేల యాభైరెండు రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే)	17-11-2022 (భౌతికం)	క్రింద పేర్కొన్న కొలతలు మరియు సరిహద్దుల పరిధిలో విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం సబ్-రిజిస్ట్రేషన్ అధికార పరిధి, విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం, బుడివలస గ్రామం, బాపిరాజు కొత్తవలస పంచాయతీ యొక్క సర్వే నం.లు 55/1పి, 55/10, 55/12, 57/12పి, 57/13పి, 57/14పి, 57/15పి, 57/16పి, 57/17పి, 57/18పి, 57/19, 57/20, 60/2పి, 60/4పి, 60/5పి, 60/7పి, 60/8, 60/9, 63/4పి, 63/5, 63/6 & 63/7 ద్వారా వ్యాపించినది, ఎల్.పి.నం.87/2017, తేదీ: 30-08-2017 ద్వారా వుడా ఆమోదించిన "పెరమ్స్ ఆదిత్య లహరి" బ్లాక్-బి, లో 90 చదరపు గజాలు(లేదా 75.251 చదరపు మీటర్లు) ప్లాట్ నం.46 ఈ ప్లాటు సర్వే నెం.60/2పిలో వేసినది. హద్దులు: తూర్పు: ప్లాట్ నం.51 భాగం, దక్షిణం: ప్లాట్ నం.45, పడమర: 30 అడుల లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.47, కొలతలు:- తూర్పు: 18 అడు (లేదా) 5.486 మీటర్లు, దక్షిణం: 45 అడు (లేదా) 13.716 మీటర్లు, విస్తీర్ణం: 90 చదరపు గజాలు.
2	విశాఖ పట్నం	HOU/VSKP/ 0119/636238	శ్రీ సువ్వారి రవి మరియు శ్రీమతి సువ్వారి సుభమణి	14/06/22	రూ. 26,16,219.40/- (ఇరవై ఆరు లక్షల పదహారు వేల రెండు వందల పంతొమ్మిది రూపాయల నలభై పైసలు మాత్రమే)	19-11-2022 (లాంఛన ప్రాయం)	విశాఖపట్నం జిల్లా, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బక్కన్నపాలెం గ్రామం యొక్క సర్వే నం.లు 55/6ఎ్ 6బి 6సి 6డి ద్వారా వ్యాపించియున్న ప్లాట్ నం.లు 52 53 54లోని పన్ను & ఎస్.ఎస్.ఆర్ ఎన్క్లేవ్ యొక్క స్టిల్ ఫ్లోర్లో 90 ఎస్ఎఫ్‌టి కొలత కారు పార్కింగ్‌తో నాలుగో అంతస్తులోని 1070 ఎస్ఎఫ్‌టి ప్లింత్ ఏరియా కలిగిన పూర్తికాని స్థాయిలో ఉన్న ఫ్లాట్ నం.501తో కలిపి మొత్తం 896.38 చదరపు మీటర్ల మొత్తం విస్తీర్ణం నుంచి 33.02 చదరపు మీటర్ల లేదా 39.50 చదరపు గజాల కొలత అవిభాజ్య మరియు అవిర్ధిష్ట భూమి వాటా మొత్తంగా. హద్దులు: తూర్పు: నగరపాల్లి అప్పారావు మరియు ఇతరులు విక్రయించిన స్థలం, దక్షిణం: బరద సూర్యప్రకాశరావుకు చెందిన స్థలం, పడమర: 30 అడు వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30 అడు వెడల్పు రోడ్డు. కొలతలు: తూర్పు: 70.0 అడు 21.33 మీటర్లు, దక్షిణం: 115.5 అడు 35.14 మీటర్లు, పడమర: 70.0 అడు 21.33 మీటర్లు, ఉత్తరం: 115.5 అడు 35.14 మీటర్లు. నాలుగో అంతస్తులోని ఫ్లాట్ నం.501 హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్ డక్ట్ దాని తర్వాత ఫ్లాట్ నం.502, పడమర: కారిడార్ దాని తర్వాత ఫ్లాట్ నం.503, ఉత్తరం: ఖాళీ స్థలం.

తేదీ : 23-11-2022, ప్రదేశము : విశాఖపట్నం,
సం/-అధీకృత అధికారి, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

గిరిజన ప్రాంత అభివృద్ధే లక్ష్యం

ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర - డుంబ్రిగూడ/అరకులోయ: గిరిజన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సంక్షేమ శాఖ మంత్రి పీడీక రాజన్న దొర అన్నారు. ఈ సందర్భంగా ఆయన రూ.3.76కోట్ల వ్యయంతో నిర్మిం చిన కిల్లోగుడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన మెనూ అందిస్తున్నారని అన్నారు. ఒరిస్సాలో రూ.500 పెన్షన్ ఇస్తుంటే మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి 2500 పెన్షన్ ఇస్తున్నారని వచ్చే జనవరి నుండి రూ. 2750 కి పెంచుతున్నారని పేర్కొన్నారు. నాబార్డ్ నిధులు రూ.147 కోట్లతో 577 రహదారులను నిర్మిస్తున్నామన్నారు. రూ.కోట్లతో 500 భవనాలు నిర్మాణం చేపట్టి 252 పూర్తి చేయడం జరిగిందన్నారు. రూ.79 కోట్లతో 354 రైతు భరోసా కేంద్రాలు, రూ.39 కోట్లతో 230 వెల్నెస్ సెంటర్లను నిర్మిస్తున్నామన్నారు. 730 కోట్లతో 985 రోడ్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీలు భర్తీ చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ 1లక్ష 10వేల 645 మంది లబ్ధిదారులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముంచంగిపుట్ మండలం సృజన కోట

లో రూ.4 కోట్ల రూపాయల వ్యయంతో వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర, గిరిజన సహకార సంస్థ చైర్పర్సన్ శోభ స్వాతి రాణీ, ట్రైకర్ చైర్మన్ సతక బుల్లి బాబు, సబ్ కలెక్టర్ వి. అభిషేక్, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండలరావు, ఈ ఈ కే. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

షిప్‌యార్డు సమస్యలపై ఎంపీకి వినతి

విశాలాంధ్ర - మల్కాపురం: హిందుస్తాన్ షిప్ యార్డ్ ఎస్ సి, ఎస్ టి ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మంగళవారం విశాఖ ఎంపీ ఎం వి వి సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసి షిప్ యార్డ్ లో ఉన్న సమస్యలను తెలియజేసారు. షిప్ యార్డ్ లో ఉన్న ప్రధాన సమస్య ఎల్ సీరీస్ రెగ్యులర్ విషయం, యార్డ్ ఆవరణలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించేలా యాజమాన్యంతో మాట్లాడాలని వినతి అందించారు. ఎంపీ మాట్లాడుతూ షిప్ యార్డును సందర్శించి కార్మికుల సమస్యలు పరిష్కరించేలా, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పేలా యాజమాన్యంతో మాట్లాడతానని తెలియజేసారు. ఎంపీని కలిసిన వారిలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వై.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె అనిల్ కుమార్, అధ్యక్షులు కె.అప్పలకొండ, అడిషనల్ సెక్రటరీ పి అనిల్ కుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

సోలార్ గ్రావిటీ పనులపై సమీక్ష

విశాలాంధ్ర - జికేవీధి: జికేవీధి మండలంలో నక్కబంధ, అద్దరవీధి, కిన్నెరబంధ, వేములగొంది, ఎలుగు రాతిబంధ గ్రామాలలో మంజూరైన సోలార్ గ్రావిటీ పనులపై ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనులు ఏ విధంగా చేయాలి ఎన్ని కుటుంబాలకు ఎంత మోతాదులో నీటి సరఫరా అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామల్లేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - నాతవరం: మండలంలో మర్రిపాలెం పంచాయతీ శ్రీదుర్గా మల్లేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి సామూహిక పూజలు చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

వీనుల విందుగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్యాన్నదానంకు తవ్వవానిపాలెం, సబ్బవరం మండలం విశాఖపట్నంకు చెందిన బోకం శ్రీనివాస్ లక్ష రూపాయల నగదు రూపంలో ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి నర్సింహరాజుకి నగదు రూపంలో అందజేశారు. ఆలయ దాతలు మర్యాదల ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం, వేదం ఆశీర్వచనం, స్వామివారి తీర్థ ప్రసాదాలు ఏఈఓ అందజేశారు. మంగళవారం సింహాద్రినాథుని జన్మ నక్షత్రం సందర్భంగా స్వాతి నక్షత్ర హోమం అనంతరం ఉత్సవమూర్తి గోవింద రాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు.

25న వైరింగ్‌లో జాగ్రత్తలపై సమావేశం

విశాలాంధ్ర - నర్సీపట్నం: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఇళ్లలో వైరింగ్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ నెల 25న నర్సీపట్నంలో ఎలక్ట్రీషియన్లతో సమావేశం నిర్వహించనున్నట్లు ఈఈ సురేష్‌బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మీటర్లను కొందరు మేకులకు వేలాడదీయడం, సర్వీసు వైర్లు భవనాలను తాకేలా ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు.

ఏపీ గిరిజన విలేకరుల నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - పాడేరు: ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్ల సంక్షేమ సేవా సంఘం అల్లూరి సీతా రామరాజు జిల్లా కేంద్రం నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం గిరిజన భవన్‌లో పరిశీలకులు సిహెచ్‌వి రమణ సమక్షంలో జరిగాయి. గౌరవ అధ్యక్షులుగా సిహెచ్‌వి రమణ, అధ్యక్షులుగా ఎ.రాజా రావు, కార్యదర్శి గుండెరి పారిజాతం, కోశాధికారి టి.మహేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కె.శివ శంకర్, సహాయ కార్యదర్శిగా జె.శ్రీరామ్, పీఆర్‌ఓ డి.రామచంద్రరావు, లీగల్ అడ్వైజర్‌గా జి. మోహన్, కన్వీనర్స్‌గా వి.జ్యోషి, కె.దుర్గ ప్రసాద్‌లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్ర మంలో సంఘ జిల్లా అధ్యక్షులు, పి.సూర్యారావు, సభ్యులు పి.సూర్య నారా యణ, టి.సునిల్ కుమార్, జె.రమణ, వి.మత్స్యలింగం, తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండలం చమ్మచింత గ్రామంలో తాండవ కుడి కాలువ గట్టుపై ఉన్న శ్రీశ్రీశ్రీ నల్లగొండమ్మ ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాదన నిర్వహించారు. గ్రామ ఇలవేల్పు అయిన ఈ అమ్మవారి ఆలయం నిర్మించి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. చమ్మచింత గ్రామంతో పాటు తాండవ మాధవనగరం, ఆర్.కొత్తూరు, ఆడాకుల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కేవీపీఎస్ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - రావికమతం: కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి అనకాపల్లి జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘ జిల్లా కార్యదర్శి ఈర్ల చిరంజీవి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన ధ్యేయంగా 1998 అక్టోబర్ 2న ఏర్పడిన సంఘం రాష్ట్ర వ్యాప్తంగా కొన్నివేల మందితో, వుమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అనేక వేల గ్రామాలలో దళితులు గిరిజనులు, ఎదుర్కొంటున్న అనేక వివక్ష రూపాలను వెలుగులోకి తీసుకువచ్చిందన్నారు. దళిత, గిరిజనుల మీద జరిగే దాడులకు కుల నిర్మాణ ధ్యేయంగా ఈనెల 24వ తేదీ గురువారం అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా శ్రామిక భవన్లో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఉమామహేశ్వరునికి గోపూజ రుద్రాభిషేకాలు

విశాలాంధ్ర - దేవరావల్లి: మండలంలోని తిమిరాం శారదా నది ఒడ్డున వెలసియున్న ఉమామహేశ్వర నీలకంఠేశ్వరుడి ఆలయంలో మంగళవారం కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా రుద్రాభిషేక, గోపూజలు ఆలయ ప్రధాన అర్చకులు పాకల కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ తిరువీధి కార్యక్రమం నిర్వహించి,భజన బృందాలు భజన కార్యక్రమాలు చేశారు.

95వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు 503 సచివాలయం పరిధిలో మంగళవారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం జరిగింది. పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు పాపయ్య రాజుపాలెం ఏరియాలోని సాయి నగర్, ఎన్‌ఏడి లేఅవుట్, సూర్య నగర్, ఎల్ఐసి లేఅవుట్, భవాని నగర్‌లలో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పేరూరి చినబాబు, రోమాల నూకరాజు, బొడ్డు నారాయణ మూర్తి, నాగేంద్ర కుమార్, పేరూరి ప్రకాశం, రాము నాయుడు, బల్లంకి శివ, సంజీవ్, బొడ్డు ప్రసాద్, కె.వి.ఆర్ లక్ష్మి,భవాని, ప్రసన్న, సూర్య కుమారి, కృష్ణ మూర్తి, చిన్నం నాయుడు, వరూధిని, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మార్గశిర మాసోత్సవాల పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - యలమంచిలి: పట్టణంలో ధర్మవరంలో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలలో ప్రతి రోజూ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు కొఠారు సాంబశివరావు అన్నారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ నుండి వచ్చే నెల 23వ తేదీ వరకు ఈ మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణంలో మొదటి గురువారం పాలాభిషేకం, పంచామృత అభిషేకాలు ఉంటాయని, 2వ గురువారం శాకాంబరీ అలంకరణలో అమ్మవారిని అలంకరించి అదే రోజు అమ్మవారికి సారి ఊరేగింపు ఉంటుందన్నారు. మూడవ గురువారం భారీ కుంకుమ పూజలు, నాల్గవ గురువారం లక్ష పుష్పాల పూజ ఉంటుందన్నారు. ఆలయంకి వచ్చే భక్తులు విధిగా మాస్కులు ధరించి సామాజిక దూరం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొఠారు కొండబాబు, మడుగుల సత్యనారాయణ, కొఠారు గోవిందు,అలిమెల్ల రాజు, చిన్నాజీ, గుల్లం మురళి, కొసిరెడ్డి నాగు తదితరులు పాల్గొన్నారు.

కుకింగ్ స్టౌవ్‌ల ప్రయోజనాలపై అవగాహన

విశాలాంధ్ర - పాడేరు: ట్రామోంటనా కంపెనీ తయారు చేసిన పొగరాని పొయ్యిలు ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని క్రాప్ జోన్ సంస్థ ఎండి సాయి బాబా తెలిపారు. క్రాప్ జోన్ ఎండి సాయిబాబా ఆధ్వర్యంలో ఏజెన్సీ మండలాలలోని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో పొగరాని పొయ్యిల ఆవశ్యకతపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి త్వరలో పొయ్యిలను పంపిణీ చేయనునున్నట్టు తెలిపారు. 24న చింతపలి, జీకే వీధి మండలంలో 23,25 తేదీలలో, అరకులోయ మండలం లో 26,28 తేదీలలో, అనంతగిరి మండలంలో 27,29 తేదీలలో, ముంచింగిపుట్టు మండలంలో 30, డిశంబర్ 2 తేదీలలో డుంబ్రిగూడ మండలంలో, కొయ్యూరు మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నామన్నారు. ఈ సదా అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రాప్ జోన్ సిబ్బంది రమేష్,లక్ష్మణ్, పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర - నర్సీపట్నం: నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎన్ఎంఎంఎస్ ద్వారా దేశంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంఎంఎస్ ద్వారా నిర్వహించే పరీక్ష ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సంవత్సరానికి 12వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు వారికి అందిస్తుంది. అందులో భాగంగా యూత్ ఫర్ సేవ, శ్రీవేమ ఎన్జీవో వేములపూడి వారి ఆధ్వర్యంలో మంగళవారం నర్సీపట్నం మండలం వేములపూడి ఏపి మోడల్ స్కూల్, బాలికల హైస్కూల్లో ఈ పరీక్ష కోసం అప్లై చేసిన సుమారు 100 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్‌ను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంధ్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ ఎన్జీవో సెక్రెటరీ బోలెం శివ, బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడిగర్ల సతీష్ పాల్గొన్నారు.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రభాకరం మృతి

విశాలాంధ్ర - ముంచింగిపుట్: మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ ప్రభాకారం (54) మృతి చెందారు. కొంత అస్వస్థతకు గురైన ప్రభాకరాన్ని సిబ్బంది హుటా హుటిన స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా వైద్య పరీక్షలు నిర్వహించగా వైద్యాధికారులు అప్పటికే మృతి చెందారని తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీడీవో కిరణ్ కుమార్ ఆసుపత్రికి చేరుకొని ప్రభాకరం మృతదేహానికి తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ మృతి చెందిన ప్రభాకరం ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో 25 ఏళ్లుగా ఆయన సేవలు అందించారని కొనియాడారు. ప్రభాకరం మృతదేహాన్ని ఆయన స్వగ్రామం పెందుర్తి మండలం పులగానిపాలెంకు తరలించారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

విశాలాంధ్ర - నాతవరం: ఎస్ఈబి అనకాపల్లి జాయింట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం గొలుగొండ ఎస్ఈబి సిఐ రాజారావు ఆధ్వర్యంలో మండలంలో గుమ్ముడుగొండ గ్రామ శివారులో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 4వేల లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశారు. అలాగే 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని మరాటి వాసు అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఈబి ఎస్సై గిరి, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు న్యాయం చేయడమే ప్రధాన లక్ష్యం

ఏఎస్ఆర్ జిల్లా చైర్‌పర్సన్ సమర్థి

విశాలాంధ్ర - అరకులోయ: అల్లూరి సీతారామరాజు జిల్లాలో మహి ళలకు జరిగిన అన్యాయాలపై న్యాయం చేయడం కోసం దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని అల్లూరి జిల్లా దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సమర్థి గులాబి స్పష్టం చేశారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కార్యవర్గ పదవి స్వీకారోత్సవ కార్యక్రమం స్థానిక వసుంధర సమావేశ మందిరంలో మంగళవారం ఘనంగా జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు స్వాతి వర్మ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమర్థి గులాబి మాట్లాడారు. సమాజంలో అన్ని విధాలుగా అన్యాయానికి అవుతున్న మహిళలను అన్ని విధాలుగా ఆదుకోవాలని లక్ష్యంతోనే రెండేళ్ల క్రితం దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందన్నారు. తన జిల్లాలో నియమితులైన మండల అధ్యక్షులు కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ మహిళలకు జరిగే అరాచకాలపై అన్యాయాలపై నిరంతరం పోరాటం జరపాలని చైతన్య పరచడమే కాకుండా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తానని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా దిశా ప్రొడక్షన్ వెల్ఫర్ ఫౌండేషన్ అరకు లోయ మండల అధ్యక్షురాలు జిల్లా కార్యదర్శి ఎస్.జ్యోతి, మండల ఉపాధ్యక్షురాలు కొర్ర కుమారి, కార్యదర్శి సమర్థి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే ద్వారా భూసమస్యలు పరిష్కారం

తహశీల్దార్ కనకారావు

విశాలాంధ్ర - నాతవరం: ఏళ్ల తరబడి సర్వే కాని భూములకు రీ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని నాతవరం తహశీల్దార్ పి.కనకారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో పి.జగ్గంపేట, రామచంద్రపురం అగ్రహారం రెవెన్యూ గ్రామాల్లో సర్వే చేస్తున్నామన్నారు. పి.జగ్గంపేట రెవెన్యూ గ్రామంలో 355 ఎకరాలలో 51 సర్వే నంబర్లలో 125 మంది రైతులు భూములు సాగు చేస్తున్నారన్నారు. రామచద్రపురం అగ్రహారం రెవెన్యూ గ్రామంలో 199 ఎకరాలలో 29 సర్వే నంబర్లలో 89 మంది రైతులు సాగు చేస్తున్నారన్నారు.

ఈ రెండు రెవెన్యూ గ్రామాల్లో భూములు అన్ సర్వే భూములుగా ప్రభుత్వం నిర్ధారించిందన్నారు. ఆయా భూములను 1912లో 1959లో సర్వే చేసి సెటిల్‌మెంట్ చేయకుడా వదిలేశారన్నారు. ఆయా భూములను ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జగనన్న భూరీసర్వేలో సర్వే చేసి సెటిల్‌మెంట్ చేసేందుకు కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి ప్రత్యేక దృష్టిసారించారన్నారు.

హుకుంపేటలో భారీ మద్యం బెల్టుషాపులు

- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని 33 పంచాయతీల్లోని 360 గ్రామాలలో మద్యం బెల్టు షాపులు వెలుస్తున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. మండల నాయకులు ఆ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యాపారులు రెచ్చిపోయి ఒరిస్సా, ఆంధ్ర నుంచి 150 రూపాయలు మద్యం బాటిల్ తీసుకు వచ్చి 250 రూపాయలకు అమ్ముతున్నారు.

బాకూరు, సూకూరు, రాప, ఉప్ప రంగశీల, తిగలవలస, బొడ్డపుట్ మజ్జివలస, కొంతెలి, కొట్నా పల్లి, పాతకోట, సంతరి, చిడిపుటు, హుకుంపేట మండల కేంద్రంలో సైతం బెల్టుషాపులు జోరుగా సాగిస్తున్నా సంబంధిత శాఖ అధికారులు ఆపకుండా కేవలం నాటుసారాపై దృష్టి పెడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరిలో 4వ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ శెట్టి నీలవేణి అధ్యక్షతన వాడివేడిగా జరిగింది. సమావేశానికి గైర్హాజరైన పలు శాఖల అధికారులపై సభ్యులు మండిపడ్డారు. అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రమే హాజరు కావడంపై ఘర్షణ వాతావరణం నెలకొంది. అటవీ శాఖ అడ్డంకులతో పలు రహదారుల నిర్మాణాలు విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటు వంటి వాటిలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అయినప్పటికీ గడిచిన నాలుగు సమావేశాల్లో రేంజ్ స్థాయి అధికారులు సమావేశానికి రాకపోవడంపై ఎంపీపీ శెట్టి నీలవేణి జెడ్పిటిసి దీసరిగంగరాజుతోపాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజర్‌పై జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపాలని తీర్మానం చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ పథకంపై సుదీర్ఘ చర్చ జరిగింది. గ్రామస్థాయిలో వైద్యాధికారులతోపాటు మందులు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్లు జ్ఞానేశ్వరి డాక్టర్ దివ్య సంతోష్ వెంకటేశులు తెలిపారు. నాడు నేడు పథకంలో అన్ని ప్రాథమిక పాఠశాలలకు నూతనంగా నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. వ్యవసాయ శాఖలో వ్యవసాయ పరికరాలను సబ్సిడీలో అందజేసేందుకు అవకాశం ఉందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శోభ తిరుపతమ్మ, శ్రావణి మూతిబోయిన సన్యాసిరావు వైస్ ఎంపీపీదూరు జయవర్ధని సర్పంచులు పాగి అప్పారావు జన్నిబిమ్మాలమ్మ సాలేపు పెంటమ్మ, కురడబోయిన రాములమ్మ, ఎంపీడీవో శ్రీహర్షిత, తహశీల్దార్ రాంబాయి, ఈవో ఆర్ డి మల్లేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి దృష్టికి జూనియర్ కళాశాల సమస్య

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు పీడిక రాజన్న దొర దృష్టికి అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి విద్యార్థుల తరఫున తీసుకుని వెళ్లారు. అరకులోయ పర్యటనకు వచ్చిన ఆయన్ను మంగళవారం సాయంత్రం అనంతగిరి మండల కేంద్రంలో కళాశాల విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమస్య వివరించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలలో ఇటీవల బాలిక మృతి చెందిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. వసతి గృహ సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాలికలకు వసతి గృహం మంజూరు చేయాలని అదే విధంగా బాలుర వసతి గృహ భవన నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా కళాశాలకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని లిఖితపూర్వకంగా ఉప ముఖ్యమంత్రిని కోరారు. నాడునేడులో అదనపు భవన నిర్మాణం సాంకేతిక కారణాలతో నిలిచిపోయిందని మంత్రి దృష్టికి ఆమె తీసుకుని వెళ్లారు. ఆ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్ సి శ్రీనివాస్ కు ఆయన ఆదేశించారు. ఈ కార్యయక్రమంలో ఆయా సర్పంచ్లు బిమ్మాలమ్మ పాగి అప్పారావు, అరకులోయ శాసనసభ్యులు శెట్టి పాల్గుణ, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ శోభాసోమేశ్వరి, వైసీపీ నాయకులు ఈశ్వరరావు కోఆప్షన్ సభ్యుడు సభ్యుడు షేక్ మదీనా, టోకూరు సర్పంచ్ మోసియా తదితరులు పాల్గొన్నారు.

24న మాజీమంత్రి పసుపులేటి మండల పర్యటన

విశాలాంధ్ర - కొయ్యూరు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పసుపులేటి బాలరాజు ఈనెల 24న మండలంలో పర్యటించనున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన పసుపులేటి బాలరాజు పాడేరు నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారు. ప్రధానంగా మన్యంలోని మారుమూల గ్రామాలకు రహదారులు రక్షిత మంచినీటి పథకాలు పలు ఆశ్రమ పాఠశాలకు నూతన భవనాల మంజూరు విషయంలో బాలరాజు కృషి విశేషమైనది. ఈనెల 24న కొయ్యూరు మండలం రేవళ్ళు గ్రామంలో మాజీ మంత్రి బాలరాజు పర్యటించనున్నారు. మాజీ మంత్రిని సాదరంగా ఆహ్వానించేందుకు గ్రామస్తులు వైసిపి నేతలు కార్యకర్తలు భారీ ఎత్తున ఏర్పాట్లను చేస్తున్నారు.

ధర్మ రక్షణ కోసం కలిసి నడుద్దాం

విశాలాంధ్ర - రాంబిల్లి: సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాంబిల్లిలో ధర్మరక్షా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సూరిగాడ నూకరాజు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ధర్మం కోసం ఎన్నో త్యాగాలు చేసి ధర్మ పరిరక్షణ కోసం పాటుపడ్డారన్నారు. వారిలో కొందరు ప్రాణాలను సైతం బలిచ్చారని అలాంటి వారిలో శ్రీ లక్ష్మణానంద సరస్వతి స్వామివారు ఒకరని ఈయన 25 సంవత్సరాల వయస్సులో తన భార్య ఇద్దరు పిల్లలను వదులుకొని ఆధ్యాత్మిక సాధన కోసం హిమాలయాలకు వెళ్లారన్నారు. అక్కడ 12 సంవత్సరాలు కఠోర తపస్సు చేసి అనంతరం ఋషికేష్ చేరుకొని శాస్త్ర ధ్యానం చేసి, వేదాంత కేసరిగా పేరుగాంచి 1965 లో తిరిగి స్వస్థలానికి చేరుకున్న స్వామీజీ గో సంరక్షణ ఉద్యమంలో భాగస్వాములు అయి, అనంతరం ధర్మ పరిరక్షణ కోసం పాటుపడ్డారన్నారు. వారు అందించిన స్ఫూర్తితో ధర్మరక్షణ కోసం కలిసి నడవాలాని, అదే విధంగా ధర్మాన్ని రక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవ ఫౌండేషన్ సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు, వై గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ చేరుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

విశాలాంధ్ర - గాజువాక సిటీ: కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డికి విశాఖ విమానాశ్రయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ,ఏపిసి సభ్యులు గాజువాక నియోజకవర్గం కోఆర్డినేటర్ కరణం రెడ్డి నరసింగరావు ,యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్ర మోహన్, నాయకులు బాల.రాజేశ్వరరావు, దిలీప్ వర్మ, మహేష్, పరశురాం రాజు, గూటూరు శంకరరావు ,నాగేశ్వరరావు, శ్రీరామ్ మూర్తి తదితరులు ఘన స్వాగతం పలికరు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా వున్న యువతకు " రోజ్గార్ మేళ " ద్వారా డబ్బై ఒక్క వేల మందికి వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగ నియామక పత్రాలు వర్చువల్‌గా ప్రారంభిస్తారని, ఆ యొక్క పత్రాలను నేరుగా 370 మంది యువతకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందజేస్తారని అన్నారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలైన సిఐఎస్ఎఫ్ బ్యాంకింగ్ బిఎస్ఎఫ్ రైల్వే పోస్టల్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా బటన్ నొక్కి దేశవ్యాప్తంగా డబ్బై ఒక్క వేల మందికి ఆయా సంస్థల్లో నియామక పత్రాలను వర్చువల్ గా అందజేశారని అన్నారు. ఉద్యోగం వచ్చిన ప్రతి ఒక్కరూ తన కుటుంబంతో పాటు భారతదేశం అభ్యున్నతికి కూడా పాటుపడాలని అన్నారు.

ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర - ముంచింగిపుట్: మండలంలో గల మారుమూల లక్ష్మీపురం పంచాయతీలో గల దొరగూడ జబడ గ్రామా లకు చెందిన 58 మంది గిరిజన రైతులకు సర్పంచ్ కొర్ర త్రినాథ్ చేతుల మీదుగా ఆర్ఓఎఫ్ పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ త్రినాథ్ మాట్లాడుతూ 2006 అటవీ హక్కు చట్టం ప్రకారం అర్హులైన ప్రతి గిరిజనుడికి అటవీ హక్కు పత్రాలు గిరిజనులకు ఇవ్వాలని అనేక పోరాటాలు చేశామన్నారు. పోరాట ఫలితంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన గిరిజన రైతులకు ఆర్.ఓ. ఏఫ్.పట్టాలు పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు. అలాగే దొరగూడా గ్రామంలో మరమ్మత్తుల గురైన మంచినీటి పథకానికి జే.జే.ఎం నిధులతో నాలుగు లక్షల రూపాయలు నిధులతో మంచినీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు వి.సుబ్బారావు, వి గురు మూర్తి, తిరుపతి, లోక్నాథ్, వార్డు మెంబర్లు ఎస్ సుదో, కృష్ణ, గణపతి తో పాటు గిరిజన రైతులు పాల్గొన్నారు.

మర్రి కామయ్యకు ప్రత్యేక గుర్తింపు

విశాలాంధ్ర - హుకుంపేట: భారత స్వాతంత్ర్య పోరటంలో ఉమ్మడి విశాఖ ఏజేన్సీ ప్రాంతాంలో ముఖ్య పాత్ర వహించిన స్వాతంత్ర్య సమరయోధుడు మర్రి కామయ్యకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ నేపథ్యంలో కామయ్య మనువడు మర్రి సుధకార్ను నేషనల్ కమిషన్ ఆఫ్ షెడ్యుల్ ట్రైబల్(ఎన్సీఎ) సంస్థ ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ రాజమండ్రిలో మంగళవారం జాతీయ స్టేటస్ కమిషన్ మెంబర్ డా.రూప్ నారాయణ్, వీ.సీ. ఎం.జగన్నా దరావులు ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో యునివర్సిటీలో నిర్వహించిన ట్రైబల్ హీరోస్ ఇన్ ఫ్రీడమ్ స్ట్రగల్ అనే అంశంపై నిర్వహించిన సెమినార్లో స్వాతంత్ర్య పోరటంలో కామయ్య పోరడిన ముఖ్యపాత్ర, తదితర అంశాలపై వారు అభివర్ణించారు. మర్రి కామయ్యకు అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కూడా ప్రత్యేక దన్యవాదములు తెలిపారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకి లేదు

టీడీపీ మాజీ ఎమ్మెల్సీ పప్పల

విశాలాంధ్ర -యలమంచిలి: ఇటీవల కర్నూలులో జరిగిన సభలో టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను విమర్శిస్తూ విశాఖలో చంద్రబాబును అడుగుపెట్టనివ్వనని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు అనడం తగదని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు అన్నారు. టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకి లేదని, ఏమైనా చేతనైతే ఈ మధ్య కాలంలో కొన్ని మండలాలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తన పార్టీ నాయకులే ఎమ్మెల్యేకి సహకరించకుండా చుక్కలు చూపించిన విషయాన్ని మరచిపోకుండా ముందు బొడ్డేడ ప్రసాద్‌ని ఎదుర్కొవాలన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నంత కాలం తనపై ఉన్న కేసులను, ఆస్తులను కాపాడుకోవడానికి అదే చంద్రబాబు నాయకత్వాన్ని అనుసరించిన విషయం మరచిపోవద్దని ఎద్దేవా చేశారు. అదే విధంగా టిటిడి బోర్డు మెంబర్‌గా పని చేసినందుకు రోజుకు 30 పాసులు వరకు ఉంటాయని, నెలకు సుమారు 900 పాసులు ఉంటాయని మరి అన్ని పాసులు ఉన్న ఎమ్మెల్యే దగ్గర కాకుండా కొంతమంది తన పార్టీ నాయకులు నా దగ్గర కి వచ్చి టిటిడి లెటర్లు పట్టుకుని వెళ్లారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్ల శివన్నారాయణ నానాజీ, సెక్రటరీ రమణబాబు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీబీసీఎన్‌సీ స్థల వివాదంలో వుండగా

టీడీఆర్ ఎలా ఇచ్చారు?

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సోషల్ వెల్ఫేర్‌కు ప్రభుత్వం కేటాయించిన 3,500 గజాల స్థలం కబ్జా ముఖ్యమంత్రికి తెలియకుండా జరుగుతుందా అంటూ హైకోర్టు, జిల్లా కోర్టులలో సీబీసీఎన్‌సీ స్థల వివాదం నడుస్తుండగా ఏ విధంగా ప్లాన్, టీడీఆర్ ఇస్తారని 22వ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ జీవిఎంసి అధికారులను ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం నగరంలోని హొటల్ మేఘాలయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.500 కోట్ల విలువైన సీబీసీఎన్‌సీ స్థలం కబ్జా ముఖ్యమంత్రికి తెలియకుండా జరుగుతుందా అని నిలదీశారు. దేవుని దయవల్ల పరిపాలన చేస్తున్నానని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అదే దేవుని స్థలాలు వైసీపీ నేతలు కబ్జా చేస్తుంటే ఏం చేస్తున్నారన్నారు. సీబీసీఎన్‌సీ ముసుగులో ఆ స్థలాన్ని ఎంపీ ఎంవీవి సత్యనారాయణ, స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ జీవి కలిసి కాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సర్వేనెంబర్ 75లోని సి బి సి ఎన్ సి స్థలాన్ని ఐదు సబ్ డివిజన్లగా విభజించారని తెలిపారు. సర్వే నంబర్ 75/1లో చర్చి ఉందని, 75/2లో స్థలం రోడ్డులో పోయిందని, 75/3లో సి బి సి ఎన్ సి ముసుగులో 18,390 గజాల స్థలంగా నిర్ధారించారు. అలాగే 75/4లో గతంలో బాలికల హాస్టల్ ఉండేదని, ఆ స్థలం సోషల్ వెల్ఫేర్ కు చెందినదని, 3వేల 500 గజాల స్థలం కేటాయించారని ఆయన తెలిపారు. సర్వేనెంబర్ 75 లోని నాలుగు సబ్ డివిజన్లు కలిపి రిజిస్ట్రేషన్ చేశారని, అది ఎలా అవుతుందన్నారు. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఎక్కడ నిర్మాణాలు చేపట్టిన కాలువలు, గెడ్డలు కబ్జా చేస్తుంటారని, కూర్మన్నపాలెంలోని ఏలేరు కాలువ కబ్జా ఇందుకు నిదర్శనం అన్నారు. సి బి సి ఎన్ సి స్థలంపై ఆరు పిటిషన్లు కోర్టులో ఉన్నాయని, 18 సంస్థలకు చెందినట్టుగా చెపుతున్న ఈ స్థలంపై 26 మందిపై హైకోర్టులో నళిని త్యాగరాజన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారని, ఇది పెండింగ్లో ఉందని ఆయన తెలిపారు. మిగిలిన పిటిషన్లలో ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వం, జీవీఎంసీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారని ఆయన వెల్లడించారు. ఈ స్థలం కబ్జాపై జీవీఎంసీ కమిషనర్ రాజబాబును కలిసి ఫిర్యాదు చేసి, గంటకుపైగా వివరించానని, కోర్టులో ఉండగా ఎలా ప్లాన్, టి డి ఆర్ ఇస్తారని అతనిని ప్రశ్నించినట్టు మూర్తి వెల్లడించారు. కమిషనర్ రాజబాబుకు ఫిర్యాదు చేసి వారం రోజులు దాటిన చర్యలు లేవన్నారు. సి బి సి ఎన్ సి స్థలానికి ఇచ్చిన ప్లాన్, టి డి ఆర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో క్రైస్తవ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు జనసేన పార్టీ ఉద్యమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు శ్రీనివాస్ పట్నాయక్, పి శ్రీనివాస్, శివ, నాగలక్ష్మి, రూప పాల్గొన్నారు.

మానవాళికి దిశా నిర్దేశం చేసేది పాత్రికేయులే..!

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్

విశాలాంధ్ర - మధురవాడ: ప్రజలను చైతన్యవంతులను చేసి దిశ నిర్దేశాలను చేసేది పాత్రికేయలేనని, విలువలతో కూడిన పాత్రికేయుల సేవలు సమాజహితానికి తోడ్పడతాయని మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల వి.జె.ఎఫ్. ప్రతిష్టాత్మక ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీతలు సీనియర్ జర్నలిస్ట్‌లు బొల్లు కృష్ణారావు (విశాలాంధ్ర), కె.తోటరామునాయుడు (సాక్షి)లకు మధురవాడ జర్నలిస్ట్ మిత్రులు ఆత్మీయ సన్మాన సత్కార అభినందన సభ నిర్వహించింది. ఈ సందర్భంగా మధురవాడ కొమ్మాది జంక్షన్ త్రిశక్తి దేవాలయ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్, జీవీఎంసీ 5వ వార్డు కార్పోరేటర్ మొల్లి హేమలత, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ సందీప్ పంచకర్ల ముఖ్య అతిదులుగా పాల్గొని సన్మాన గ్రహీతలకు దుశ్శాలువ గజమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీమంత్రి అవంతి మాట్లాడుతూ సమాజానికి పాత్రికేయుల సేవలు ఏంతో అవసరమన్నారు. సమాజసేలో అత్యుత్తమ ప్రతిభకనబరిచే జర్నలిస్టులను గుర్తించి విజేఎఫ్ అందించిన ఉత్తమ జర్నలిస్ట్ ల అవార్డ్ అందుకున్న బొల్లుకృష్ణారావు(విశాలాంధ్ర), కె.తోటరామునాయుడు(సాక్షి) సేవలు కొనియాడక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మహేష్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఈఎన్ఎస్ చంద్రరావు, పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, 5,6,7 వార్డుల అధ్యక్షులు పోతినహనుమంతరావు, బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, వాంద్రాసి రవికుమార్, సంజీవ్ యాదవ్, పోతిన మూర్తిబాబు, పిళ్ళరమణ, చేకూరి రజని, కుడితి రామారావు, నూకవరపుబాబ్జి, టీడీపీ నాయకులు మొల్లిలక్ష్మణరావు,వాంద్రాసి అప్పలరాజు, బోయిశ్రీను, బోయిరమాదేవి, నమ్మిశ్రీను, గురునాథ్, మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క శ్రీధర్, కనకదుర్గ ఈవెంట్స్ అధినేత కోరాయి సురేష్, బిజెపి నాయకులు ప్రదీప్,సిపిఎం అప్పలరాజు, రాజ్ కుమార్, జనసేన నాయకులు బి.వి.కృష్ణయ్య, పోతిన అనురాధ, పౌర సేవాసంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్, జగన్మోహన చౌదరి, రమేష్, వంటాకుల శ్రీనివాస్, ఆశాజ్యోతి, నాగేశ్వరరావు, జీవీఎంసీ ఏసీపీ శాస్త్రి షహనాబ్, ఎలక్ట్రికల్ ఏఈ రామ్మూర్తి పాల్గొన్నారు.

జనసేన పార్టీ గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్

విశాలాంధ్ర - పాయకరావుపేట: జనసేన పార్టీ గురించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మాట్లాడే హక్కు లేదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులను, కార్యకర్తలను రౌడీలుగా చిత్రీకరించి ముఖ్యమంత్రి మాట్లాడటాన్ని శివదత్ తీవ్రంగా ఖండించారు. జగన్మోహన్ రెడ్డి జైలు జీవితాన్ని అనుభవించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. రౌడీలు, అవినీతి పరులు వైసిపి లోనే ఉన్నారని సంగతి ముఖ్యమంత్రి కి తెలియదా అని ప్రశ్నించారు. 51 మంది నేర చరిత్ర కలిగిన ఎమ్మెల్యేలు వైసీపీలోనే ఉన్నారని తెలిపారు. జగన్ పరిపాలనలో భవన నిర్మాణ కార్మికులు, మత్స్యకారులు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అన్ని విధాల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గృహ నిర్మాణాల్లో అవినీతి రాజ్యం ఏలుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జగ్గనదొర, ఆచంట దొర, నారపురెడ్డి పద్మావతి, పల్లి దుర్గారావు, శివలంక నాగమల్లి, పెదిరెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఐ కమిషనర్‌ను కలిసిన కలెక్టర్, సీపీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర సమాచార కమిషనర్ (ఆర్టీఐ) ఉల్చల హరి ప్రసాద రెడ్డి ని జిల్లా కలెక్టర్ డా. మల్లిఖార్జున పుష్ప గుచ్ఛం అంద జేసి మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర సమాచార కమిషనర్ (ఆర్ టి ఐ) మంగళ వారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్., కమిషనర్ ఆఫ్ పోలీస్ సి హెచ్ శ్రీకాంత్, డి సి పి సుమిత్ సునిల్ గరుడ్ వారిని మర్యాద పూర్వకంగా కలిశారు.

జి.అగ్రహారంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ వైద్య సేవలకు రోగుల నుండి మంచి స్పందన వస్తుంది. ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడంలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మండలంలోని జి.అగ్రహారం గ్రామంలో వడ్డాది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఇక్కడ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందారపు మంగమ్మ, పానాపతి, ఉప సర్పంచ్ మాడ్సి దేవుళ్ళు, వైద్యురాలు మౌనిక, ఎంపీహెచ్ఓ మోజేష్, హెల్త్ అసిస్టెంట్ వెంకట రమణ, ఏఎన్ఎం గౌరీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశీవిశ్వేశ్వరస్వామి పల్లకి సేవ

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం పెద్ద చెరువు వద్ద గల అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశి విశ్వేశ్వర స్వామి పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవకు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి హాజరయ్యారు. పల్లకి సేవను ఆలయం వద్ద నుండి గొర్లి వీధి, ఐదు రోడ్ల జంక్షన్, కృష్ణబజార్, అబీద్ సెంటర్ , పాత బస్టాండ్ మీదుగా పల్లకి సేవ నిర్వహించినట్లు ఆలయ అర్చకులు బి.జగదీష్ శర్మ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈనెల 18వ తేదీ శుక్రవారం అన్న సమారాధన నిర్వహించామని, దీనికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారఅన్నారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమానికి దాతలు పూర్తి సహాయ సహకారాలు అందించారని వారందరికీ స్వామి ఆశీస్సులు మెండుగా ఉంటాయని అన్నారు. అలాగే దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సేవలో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో కురచ అప్పలనాయుడు, కురచ సత్యనారాయణ, కురచ చిట్టిబాబు, తమటపు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన చట్టాలు పరిరక్షించాలని ప్రజాసంఘాల కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - అరకులోయ: గిరిజన చట్టాలు, హక్కులు పరిరక్షించాలని, అరకులోయ లో గిరిజనుడు నిర్మించుకున్న విజయ్ విలాస్ లాడ్జి కూల్చివేతకు పంచాయతీ అధికారులు ఇచ్చిన నోటీసులను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాత్రి ఏపీ గిరిజన సంఘం, వివిధ ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ పర్యాటక కేంద్రమైన అరకులోయలో అనేకమంది గిరిజనులు గిరిజన చట్టాలను, హక్కులను కాలరాస్తూ ఒకటి 1/70 భూబదలాయింపు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమ నిర్మాణాలు, బహుళ అంతస్తులు చేపడుతుంటే చూస్తూ అధికారులు మౌనం వహించడం తగదన్నారు. భయభ్రాంతులకు గురి చేస్తూ మానసిక ఆందోళనకు గురి చేస్తున్న పంచాయితీ, రెవెన్యూ అధికారుల తీరుకు నిరసనగా వివిధ ప్రజాసంఘాలు ఒక వేదిక పైకి వచ్చి గిరిజన చట్టాలు హక్కులు కాపాడాలని డిమాండ్ చేశారు. అడుగడుగునా గిరిజన హక్కులకు భంగం వాటిల్లినా, ప్రభుత్వం అధికారుల మౌనం వెనుక అంతరం ఏమిటని వారు ప్రశ్నించారు. విజయ విలాస్ కూల్చివేస్తామని పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేయడం వెనుక ఎవరు బలమైన నాయకుల ప్రోత్సాహంతోనే ఇటువంటి కక్షపూరిత చర్యలు చేపడుతున్నారని వారు అభిప్రాయపడ్డారు. గిరిజనులు అభివృద్ధి చెందడం ఇక్కడి అధికారులకు ఇష్టం లేదా అని వారు ప్రశ్నించారు. అనంతరం తొలగించిన విజయ విలస్ లాడ్జి బోర్డులను అందరి సమక్షంలో పాతిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, వివిధ ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, గిరిజన, కార్మిక సంఘాల నాయకులు వి.త్రినాధరావు, కొర్రా రవి, పొద్దు బాలదేవ్, చట్టు మోహన్, నందో, సాంబ, రాజ్ కుమార్, మహేష్, రామన్న, గంగరాజు, అశ్వదమ, చిన్న బాబు, మండి నాగేశ్వరరావు, అడ్వకేట్ శ్రీనివాస్, దురియా సాయిబాబా వంతల తదితరులు పాల్గొన్నారు.

కాంతిలాల్‌దండే జారీ చేసిన జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతిలాల్ దండే గిరిజన ప్రాంతంలో గల ఆశ్రమ వసతి గృహాల్లో వివిధ సంఘాల ప్రజాప్రతినిధులకు ప్రవేశం లేదంటు జారీ చేసిన జీవోను తక్షణమే విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎం శ్రీను, వైస్ ఎంపీపీ 1 వి.సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ వసతి గృహంలో గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కారం కావాలంటే, గిరిజన సంఘాలు ప్రజాసంఘాల నాయకులు వసతి గృహంలో అనుమతి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు అధికార పార్టీ నాయకులు వసతి గృహాల్లో ప్రవేశం తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తారే తప్ప విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రక్కదోవ పట్టిస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహంలో గిరిజన సంఘాలు, ప్రజా సంఘాలు ప్రవేశిస్తే గిరిజన ప్రాంతంలో గల వసతి గృహంలో విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బయటకు తీస్తే ఆ సమస్యలను పరిష్కారానికి మార్గం సులువు అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో వల్ల వసతి గృహాల్లో అక్రమాలు మరి ఎక్కువ జరిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల్లో ఇచ్చే మెనూ సైతం వసతి గృహ నిర్వాహకులు ఇష్టానుసారంగా అమలు చేసే వీలుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ డైరెక్టర్ గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు ప్రవేశానికి నిషేధించిన జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రామదాసుగెన్ను, సోదోనో, ఏం నర్సింగ్ రావు పడాల్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధిని మెరుగుపర్చుకోవాలి

విశాలాంధ్ర -విశాఖసిటీ: దివ్యాంగులందరూ అన్ని రంగాలలో స్కిల్ ని పెంపొందించుకోవాలని ఏపీ డాక్టోరల్ ఫోరమ్ కో ఆర్డినేటర్ డాక్టర్ సురేష్ మీనన్ అన్నారు. ముడసర్లోవ పార్క్ నందు జరిగిన దివ్యాంగుల కార్తీక వనమహొత్సవ కార్యక్రమము నందు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమము దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచిత వివాహ పరిచయ కార్యక్రమంలో వధువరులను వేదికకు పరిచయము చేశారు. ఆట పాటలతో అలరించారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో అనకాపల్లి ధివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు నూకాప్పారావు, ఒమ్మి రామరాజు , తిరుపతి, గురుమూర్తి, భద్రం, బాల,గణపతి, మోహన్, ఈశ్వరరావు, స్వర్ణ, అరుణ, రఘునాథ్ వండా, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

మార్గశిర మాసోత్సవాలకు ఆహ్వానాలు అందజేత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం ఉదయం సీతమ్మధారలో ఉన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు ధర్మకర్త మండలి సభ్యులు అందజేశారు. అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనాలని ముత్తంశెట్టిని కోరారు. ఆహ్వాన పత్రం అందజేసిన వారిలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొల్లి సింహాచలం, సభ్యులు వంకాయల మారుతి ప్రసాద్, సతీష్, సుబ్రహ్మణ్యం, బెహరా వెంకటరత్నం, అనురాధ తదితరులు ఉన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి కలిసిన నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగుత్తుల గోపీను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రావాడ సత్యనారాయణ, లోకా లోవరాజు నర్సీపట్నం న్యాయ స్థానాల కాంప్లెక్స్‌లో పరిధిలో ఉన్న అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా అదనపు జిల్లా న్యాయస్థానం ఆవశ్యకతను ఆయనకు వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైల శ్రీనివాస్, కృష్ణమోహన్, ఎస్‌కె.నాయుడు, కెఆర్‌వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు 12శాతం హెచ్‌ఆర్‌ఎ వర్తింపజేయాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీ పరనిధి నుండి ఎనిమిది కిలో మీటర్ల వరకు ఉన్న గ్రామాలలో పని చేయుచున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు 12 శాతం హెచ్‌ఆర్‌ఎ వర్తింపజేసే విధంగా గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాలని డిఆర్ఓ వెంకటరమణకు మంగళవారం పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు డిజి.నాథ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిజి.నాథ్ మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీలో 50వేల మంది జనాభా ఉన్నారని, మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు 12శాతం హెచ్‌ఆర్‌ఎ వర్తింపజేయాలని పిఆర్‌టియు సంఘం విజ్ఞప్తి మేరకు 17.03.2022న అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. మరలా మా సంఘం తరపున నర్సీపట్నం మున్సిపాలిటీ నుండి ఎనిమిది కిలో మీటర్లు వరకు ఉన్న గ్రామాలలో పని చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు 12శాతం హెచ్‌ఆర్‌ఎ వర్తింపజేసే విధంగా ఆ గ్రామాల దూరాలను కొలిచి ఉన్నతాధికారులకు నివేదించాలని కోరారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధి నుంచి ఎనిమిది కిలో మీటర్ల దూరం ఉన్న గ్రామాలను ఆర్అండ్‌బిశాఖ వారు గుర్తించారని, దీనికి సంబంధించిన ఫైల్ ఆర్అండ్‌బి ఎస్ఇ వారి వద్ద నుండి తమ కార్యాలయంనకు చేరిందన్నారు. కావున సంబంధిత ఫైల్‌ను పరిశీలించి నర్సీపట్నం మున్సిపాలిటీ నుండి ఎనిమిది కిలో మీటర్ల దూరం ఉన్న గ్రామాలలో పని చేయుచున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు 12శాతం హెచ్‌ఆర్‌ఎ వర్తింపజేసే విధంగా గెజిట్ నోటిఫికేషన్ ఇప్పించాలని కోరారు.

నేడు యలమంచిలి-అనకాపల్లి రైల్వే గేటు మూసివేత

విశాలాంధ్ర-యలమంచిలి: యలమంచిలి పట్టణంలోని యలమంచిలి-అనకాపల్లి వెళ్లే రహదారిలో ఉన్న రైల్వేగేట్‌ను బుధవారం మూసివేస్తున్నట్లు రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఎమ్మార్వో మున్సిపల్‌శాఖతో పాటు పోలీస్ అధికారులకు అందజేశారు.మరమ్మతుల కారణంగా నేడురైల్వేగేట్ గేట్లు మూసివుంటుందని పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని.. వాహనదారులు బైపాస్ మీదుగా రాకపోకలు సాగించాలని సూచించారు. పట్టణంలో ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. బుధవారం కొనసాగే మరమ్మతులకు వాహనదారులు సహకరించాలని కోరారు.

పందులు నగరంలో లేకుండా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని పందుల పెంపకం దారులు స్వచ్ఛందంగా తమ పందులను నగర పరిధి నుండి తరలించాలని జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు మంగళవారం తెలిపారు. ఈ రోజు జివిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని జోన్ల నుండి వచ్చిన పందుల పెంపకం దార్లతో అదనపు కమిషనర్ వి. సన్యాసి రావు, వెటర్నరి డాక్టర్ కిషోర్ ఆధ్వర్యంలో పందుల నిర్మూలన కొరకు ప్రధాన కార్యాలయపు మీటింగ్ హాలులో సమావేశం నిర్వహించారు. పందుల పెంపకం వలన పర్యావరణానికి, నగర పరిశుభ్రతకు, ప్రజా ఆరోగ్యానికి తీవ్ర విఘాతం కలుగుతుందని, తిండి కోసం రోడ్ల మీద డస్ట్ బిన్లలో ఉన్న వ్యర్థాలను చిందర వందరగా పడవేస్తున్నాయని అంతేకాకుండా చిన్న పిల్లలు, ముసలి వాళ్ళు ఉన్న ఇళ్లలో ఆహారం కొరకు చొరబడి వారిని గాయపరిచిన సందర్భాలు ఉన్నాయని, పందుల పెంపకం దారులకు ఎన్ని పర్యాయములు హెచ్చరించిననూ పందులను నగరం నుండి తరలించడం లేనందున నవంబర్ 30వ తేదీ నాటికి నగరంలో పందులు ఉండకూడదని, అలా కనిపించిన యెడల గన్ మెన్లతో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి పందులను కాల్చి చంపడం జరుగుతుందని తెలిపారు. అలా చేయని యెడల పందులు పెంపకం దారులపై బైండోవర్ కేసులు పెట్టడం జరుగుతుందని పందుల పెంపకం దార్లను హెచ్చరించారు. దీనిపై పందుల పెంపకం దార్లు స్పందిస్తూ పందులను స్వచ్ఛందంగా నగరం నుండి తరలిస్తామని తెలిపారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వితరణ

విశాలాంధ్ర - దేవరాపల్లి: మండల కేంద్రానికి అనుకొని ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ శివారు బూసుపాడు, టెంకిబిడ్డ గ్రామాల్లో ఉన్న గిరిజనులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి 10 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి 25 కుటుంబాలకు కు రగ్గులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు, మాట్లాడుతూ చలికాలంలో ప్రతీ ఒక్కరు ఈ రగ్గులును ఉపయోగించి ఎముకలు కొరికే చలి నుంచి రక్షణ పొంధాలని కోరారు. ఈ గ్రామాల్లో ఉన్న ప్రజలకు విద్య, ఆరోగ్యం మొదలగు అవసరాలు నిమిత్తం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందించడానికి సిద్ధంగా ఉంది అని ట్రస్ట్ ప్రతినిధులు తెలియజేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు సింగంపల్లి అర్జున అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో సింగంపల్లి అచ్చిబాబు సెక్రటరీ, ఉపాధ్యాయులు సూరెడ్డి బాబూరావు, లెక్కల నారాయణరావు, లెక్కల కోటేశ్వరరావు, లెక్కల సత్యనారాయణ, దొగ్గ ఎరుకు నాయుడు, మహిళా పోలీస్ లావణ్య, వాలంటీర్ రాము, వార్డ్ మెంబెర్ శ్రీను, స్థానిక గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.